ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 18.06.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రైతు భరోసా నిధులను ఈ నెల 30 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో విడుదల చేస్తారు.

2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం గుర్రంగుడ ఇకో పార్కులో మొక్క నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.

3. జూన్ 21న నీట్-యూజీ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

4. తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు 11 శాతం ఫిట్‌మెంట్‌ను అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.

**మంత్రి వర్గ సమావేశం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు ఇన్ఫార్మల్ మంత్రి వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రామగుండంలో

ఉత్పత్తి చేసే ఎరువులను అధికశాతం రాష్ట్రరైతు ప్రయోజనాల  దృష్ట్యా రాష్ట్రానికే ఇవ్వాలని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ధనసరి సీతక్క కోరారు. వానాకాలంలో పండించే 7 రకాల సన్నరకం వంగడాలకు బోనస్ ఇవ్వాలని, రైతు భరోసా నిధులను ఈ నెల 30 వ తేదీన విడుదల చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించే బహిరంగ సభలో నిధులను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేయనున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా యాసంగిలో వరి అధిక శాతంలో పండించినట్లు  తెలిపారు. అలాగే మెట్రో విస్తరణకు కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు నిధులు తీసుకురావడానికి సహకారం అందించాలని మంత్రులు కోరారు. తొలిసారిగా డిజిటల్ కేబినెట్ విధానంలో కాగితరహిత సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. వీబీజీరాంజీ పథకంలో 40:60 నిష్పత్తిని నిర్ణయించటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఈ పథకం అమలవుతున్న తీరు అధ్యయనం చేయడానికి పలువురు మంత్రులతోకూడిన సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రులు తెలిపారు.

MSM

**వనమహోత్సవం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు సాయంత్రం గుర్రంగుడ ఇకో పార్కులో మొక్క నాటి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.      ఈ పర్యటనలో భాగంగా

గుర్రంగుడ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో రూ.17.84 కోట్ల విలువైన ప్రాజెక్టులతో పాటు మొత్తం రూ.35.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నిజామాబాద్ , మెదక్, వరంగల్ వంటి పలు జిల్లాల్లో రూ.17.66 కోట్ల విలువైన వివిధ ఇకో పార్కులు, అర్బన్ పార్కులు , వన్యప్రాణుల సంరక్షణ మౌలిక వసతులను ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు.

డెస్క్

**రామచందర్ రావు**

ఈ నెల చివరి వారంలో జరగనున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆహ్వానించేందుకు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు , ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో నాయకులు తెలంగాణలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ భవిష్యత్తు వ్యూహాలు , రాబోయే సంస్థాగత కార్యకలాపాలపై సుదీర్ఘంగా చర్చించారు.

పీటీసీ హైదరాబాద్

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**

వానకాలం పంటల సాగు వేళ రాష్ట్ర రైతుల కోసం  తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రుల ప్రత్యేక సమావేశంలో తీసుకున్న  నిర్ణయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ వానకాలం సీజన్ నుండి మొత్తం 7 రకాల సన్న వడ్ల రకాలకు క్వింటాకు  500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది అన్నారు.

బైట్: ఉత్తమ్

పీటీసీ హైదరాబాద్

**ఆర్టీసీ**

జూన్ 21న  నీట్-యూజీ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.       పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి విద్యార్థులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా దీనిని అమలు చేయాలని  రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా   విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చు    ని అన్నారు. పరీక్ష జరిగే రూట్లలో ప్రత్యేక బస్సులను కూడా  నడపనున్నట్లు మంత్రి తెలిపారు.

పీటీసీ హైదరాబాద్

**కవిత**

తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా మన హక్కుల కోసం పోరాడటం ఆవేదన కలిగిస్తోందని తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట కవిత అన్నారు . కరీంనగర్ లో పర్యట నలో భాగంగా 'తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షలు – సాధన' అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ .. తెలంగాణ ప్రజలను ఉగ్రవాదులు , వేర్పాటు వాదులన్న పవన్ కళ్యాణ్ పై దేశ ద్రోహం కేసు పెట్టాలని డిమాండ్ చే శారు. ఉద్యమకారుల కు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే ఉంటాం అని కరీంనగర్ లో తెలంగాణ చౌక్ లో అభివృద్ధి కార్యక్రమం పేరుతో మనం 2009 లో పెట్టుకున్న తెలంగాణ తల్లి విగ్రహం తీసేశారని, ఇది ఆప్రాంతానికి తీరని అవమానమని పేర్కొన్నారు.

పీటీసీ, కరీంనగర్

**పొన్నం**

30 నెలల పాలన తర్వాత టీజీఎస్ ఆర్టీసీ సాధించిన ప్రగతిపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జూలై 1 నుండి 11 శాతం ఆర్పీఎస్-2021 ఫిట్‌మెంట్‌ను అమలు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అలాగే ఆర్టీసీ యూనియన్ ఎన్నికలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మరణించిన ఉద్యోగి శంకర్ కుటుంబానికి 1 కోటి

రూపాయల చెక్కు , ఒక ఉద్యోగం , ఇల్లుతో కూడిన తక్షణ సహాయాన్ని అందించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అదనంగా , 2,815 కొత్త బస్సుల కొనుగోలు, 1,137 కంటే ఎక్కువ కారుణ్య నియామకాల గురించి ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. నాగర్‌కర్నూల్ , పెద్దపల్లి, వేములవాడ వంటి ప్రాంతాలలో బస్ డిపోలు, స్టేషన్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

పీటీసీ హైదరాబాద్

**నషాముక్త్ భారత్ బైట్**

నషాముక్త్ భారత్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో జోనల్ డైరెక్టర్ పి. యశ్వంత్ చెప్పారు. ఈరోజు ప్రత్యేకంగా ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... యశ్వంత్

డెస్క్

**ఉస్మానియా యూనివర్సిటీ**

ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో, ఫోర్స్ సైన్ ఎగ్జిక్యూటివ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23 ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఆర్ట్స్ కాలేజి ఎదురుగా జరిగే ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా 10 మంది ట్రైనీ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనున్నారు

ఎంపికైన అభ్యర్థులకు 35 వేల రూపాయల వరకు జీతం ఉంటుంది. 26 నుంచి 32 సంవత్సరాల వయస్సు మధ్య గల గ్రాడ్యుయేషన్ పూర్తైన పురుషులు ఈ ఉద్యోగాలకు అర్హులు. అభ్యర్థులు తమ వెంట విద్యార్హతల సర్టిఫికేట్లను తీసుకురావాల్సి ఉంటుంది. పూర్తి వివరాల కోసం హెచ్ ఆర్ ఎ. వర్మను 9247526978 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు.

పీటీసీ హైదరాబాద్

**యోగా దినోత్సవం**

పెద్దపల్లి జిల్లాలో యోగా దినోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పెద్దపల్లి జిల్లా యువజన , క్రీడా శాఖ అధికారి సురేష్ తెలిపారు. ప్రతి ఒక్కరు యోగా ప్రాముఖ్యత తెలుసుకొని ,యోగా అనేది ప్రతి ఒక్కరి జీవన శైలిలో భాగం కావాలని అన్నారు.

బైట్: క్రీడా శాఖ అధికారి

పీటీసీ పెద్దపల్లి

**డీఎస్పీ అరుణ్**

ఖమ్మం జిల్లా దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో ఈరోజు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గృహ అవసర వస్తువులను, పిల్లలకు పలకలు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని వలస ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని  తెలిపారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.

పీటీసీ భద్రాద్రి కొత్తగూడెం

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రైతులకు ఎలాంటి నష్టాలు కలగకుండా నాణ్యమైన విత్తనాలు , ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు , పురుగుమందులను అందుబాటులో ఉండేలా ఐకేపీ రైతు సేవా కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఈరోజు జనగామ మండలంలోని మరిగడి గ్రామంలో మొదటి సారిగా ఏర్పాటు చేసిన ఐకేపీ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్

ప్రారంభించి, కేంద్రంలోని సౌకర్యాలు , నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐకేపీ రైతు సేవా కేంద్రంలో విక్రయించే ఎరువులు , విత్తనాలు, పురుగుమందులకు సంబంధించిన లైసెన్సులను దుకాణంలో స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు.

**పీటీసీ జనగామ**

**కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహకరించాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు.

పీటీసీ మహబూబ్ నగర్